**ఇండియా ఫౌండేషన్ ఫర్ ది ఆర్ట్స్**
**తన కళల అధ్యయన** కార్యక్రమం కింద
ప్రభుత్వ-సహాయక, లాభాపేక్షలేని పాఠశాలల నుండి
**కళల ఏకీకృత కార్యక్రమానికి**
ప్రతిపాదనలు ఆహ్వానిస్తోంది
**చివరి తేదీ: December 15, 2026**

ఇండియా ఫౌండేషన్ ఫర్ ది ఆర్ట్స్ (ఐఎఫ్ఏ) భారతదేశం అంతటా మెట్రోపాలిటన్ యేతర ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ-సహాయక, లాభాపేక్షలేని పాఠశాలల్లో ఆర్ట్స్-ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టులను అమలు చేయడానికి ప్రయత్నిస్తుంది, ఇది కళల విద్య ద్వారా బోధనను, అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది.

కలి-కలిసు అనే బోధన కార్యక్రమం ('నేర్చుకో' - 'నేర్పించు' అని కన్నడలో అర్థం) పాఠ్యాంశాల ఆధారిత బోధన పద్ధతుల కోసం వివిధ కళారూపాలను ఉపయోగించడం ద్వారా పాఠశాలల్లో అభ్యాసాన్ని ఆకర్షణీయమైన, ఆనందకరమైన అనుభవంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ఆలోచనకు అనుగుణంగా, ఐఎఫ్ఏ ప్రభుత్వ-సహాయక, లాభాపేక్షలేని పాఠశాలల నుండి ప్రాజెక్టు ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది. ఇవి కళలతో కూడిన సమగ్ర బోధనా పద్ధతులకు దృఢమైన పునాదిని వేయడం, విద్యార్థులలో ఉత్సుకత, సృజనాత్మకతను ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఇంతక ముందు సంవత్సరాల్లో చేసిన కొన్ని ప్రాజెక్టుల గురించి మరింత తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

## ప్రాజెక్టుల పరిధి:

ఈ ప్రాజెక్టులు ఈ క్రింది లక్ష్యాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లక్ష్యాలను అడ్రెస్ చేయాలి:

- స్థానిక కళారూపాలు, సాంస్కృతిక పద్ధతులను తరగతి గది అభ్యాసం, బోధనతో అనుసంధానించడం.
- అన్ని విషయాల అభ్యాసం, బోధన ప్రక్రియలలో కళలను సమగ్రపరచడం.
- విద్యార్థుల ప్రత్యక్ష అనుభవాలను తరగతి గది అభ్యాసంలో చేర్చడం.
- స్థానిక కళాకారులు, సముహ శక్తులతో కలిసి పనిచేయడం.

**ప్రాజెక్టు కాల పరిమితి:** కనీసం సంవత్సరం, గరిష్టంగా ఒకటిన్నర సంవత్సరం

**బడ్జెట్: Rs 4,00,000/-** (నాలుగు లక్షలు) దాటకుండా.

## ఎవరు దరఖాస్తు చేయవచ్చు?

మెట్రోపాలిటన్ యేతర ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ-సహాయక, లాభాపేక్షలేని పాఠశాలలు. ఆ పాఠశాల స్థానిక భాషలతో కలిసి పనిచేయాలి. కళలూ సంస్కృతీ బోధనలో, అభ్యాసంలో అంతర్భాగమని విశ్వసించాలి.

## అర్హత:

- పాఠశాల సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1860 / ఇండియన్ ట్రస్ట్ యాక్ట్ 1882 కింద రిజిస్టర్ చేయబడిన సంస్థ యాజమాన్యంలో / నిర్వహణలో ఉండాలి.
- మూడేళ్ళుగా ఉనికిలో ఉండి ఉండాలి.
- రెండేళ్ళ చిట్టా పద్దుల ఖాతా స్టేట్మెంట్ ఉండాలి.
- దానికి చెల్లుబాటయ్యే శాశ్వత ఖాతా సంఖ్య (PAN) ఉండాలి.

## సమర్పణ మార్గదర్శకాలు:

మీరు మీ ప్రతిపాదనను ఇంగ్లీష్‌తో సహా ఏ భారతీయ భాషలోనైనా రాయవచ్చు. ఐఎఫ్ఏ ఇంగ్లీష్ కాకుండా ఇతర భారతీయ భాషలలో ప్రాజెక్టులను ప్రోత్సహిస్తుంది.

## మీ తుది ప్రతిపాదనలో ఇవి తప్పనిసరిగా కలిగి ఉండాలి:

- ప్రాజెక్ట్ శీర్షిక
- పాఠశాల  లక్ష్యం / దృష్టి / అవలోకనం
- విద్యార్థుల సామాజిక-సాంస్కృతిక నేపథ్యం
- ప్రతిపాదిత ప్రాజెక్ట్ తాలుకు లక్ష్యాలు
- పద్ధతి, వివరణాత్మక పని ప్రణాళిక
- ప్రాజెక్ట్‌లో భాగమైన రిసోర్స్ పర్సన్‌ల వివరాలు
- ప్రాజెక్ట్ మూల్యాంకన ప్రక్రియ
- ప్రాజెక్ట్ నుండి ఆశించిన ఫలితాలు
- బడ్జెట్ తాలుకు వివరణాత్మక విభజన

## సహాయక అనుబంధాలలో ఇవి ఉండాలి:

- ట్రస్ట్ డీడ్ / అసోసియేషన్ మెమోరాండం కాపీ
- ప్రస్తుత ట్రస్టీలు/సభ్యుల జాబితా మరియు ప్రొఫైల్
- 12A / సొసైటీ చట్టం కింద రిజిస్ట్రేషన్ కాపీ
- కనీసం గత రెండు సంవత్సరాల ఆడిటర్ నివేదిక / ఆడిట్ చేయబడిన ఖాతాల స్టేట్‌మెంట్
- సంస్థ పాన్ (PAN) నకలు

- గత లేదా ప్రస్తుత ఆర్ట్స్ ఎడ్యుకేషన్ కార్యకలాపాల వివరాలు ఏదైనా ఉన్నట్లయితే అవీ.

తుది ప్రతిపాదనను, సహాయక అనుబంధాలతో పాటు, **December 15, 2026** న లేదా అంతకు ముందు deepak@indiaifa.org కు 25 MB మించని ఒకే ఈ మెయిల్‌లో ఆన్‌లైన్‌లో సమర్పించాలి.

**Subject line: IFA National Schools 2026-27 Proposal**

**అసంపూర్ణ ప్రతిపాదనలు, దరఖాస్తుదారుల అర్హత ప్రమాణాల పరిధిలోకి రాని ప్రతిపాదనలు విస్మరించబడతాయని దయచేసి గమనంలో ఉంచుకోండి.**

**ఎంపిక ప్రక్రియ:** షార్ట్‌లిస్ట్ చేయబడిన ప్రతిపాదనలను బాహ్య ప్యానెల్ మూల్యాంకనం చేస్తుంది. దరఖాస్తుదారులు తమ ప్రాజెక్ట్ ఆలోచనలను ప్యానెల్‌కు సమర్పించాల్సి ఉంటుంది. ప్రాజెక్ట్ ఎంపికలపై తుది నిర్ణయం ఐఎఫ్ఏ దే.
**ఎంపిక చేయబడిన అన్ని ప్రాజెక్టులను ఐఎఫ్ఏ అమలు చేస్తుంది.**

## ముఖ్య తేదీలు:

- తుది ప్రతిపాదనలను సమర్పించడానికి చివరి తేదీ: **December 15, 2026**
- అమలు కోసం ఎంపిక చేసిన ప్రాజెక్టులను **January 2027**లో ప్రకటిస్తారు.

***పిల్లలు, యువతకు మద్దతు ఇచ్చే, గౌరవించే, రక్షించే సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి ఐఎఫ్ఏ కట్టుబడి ఉందని దయచేసి గమనంలో ఉంచుకోండి. దరఖాస్తుదారు దీనికి అనుగుణంగా ఉండాలి. అన్ని సమయాల్లో దీనిని సమర్థించాలి.***